# జీవితమే ఒక అనంతరాగం

## ఉప్పలూరి సత్యనారాయణ

ఆ వేళ ఆదివారం శలవు కావటంచేత శ్రినివాసమూర్తి ఇంట్లోనే వుండిపోయారు. ప్రక్కమీదినుంచి లేచేసరికి ఉదయం ఎనిమిది గంటలైంది. పని పిల్ల వచ్చి వంట పాత్రలు శుభ్రంచేసి వెళ్ళిపోయింది. పాలవాడు ఇంకా రాలేదు. శ్రీనివాసమూర్తి స్నానాదికాలు ముగించుకుని పాలవాడికోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు.

తనది వొంటరి జీవితం భార్యపోయి దాదాపు పది సంవత్సరాలు గడిచింది. భార్య చనిపోయేనాటికి తన ఇద్దరు పిల్లలు చిన్నవాళ్ళు. తిరిగి పెళ్ళి చేసుకుంటే, కొత్తగా వచ్చే భార్యతో అనేక కొత్త సమస్యలు పుట్టుకొస్తాయి. తన సౌఖ్యం కోసం పిల్లల భవిష్యత్తును పణంగాపెట్టటం ఇష్టంలేక పునర్వివాహం ప్రసక్తి తేలేదు.

ఇప్పుడు తన పిల్లలిద్దరూ పెద్దవాళ్ళయ్యారు. ప్రయోజకులయ్యారు. తన కొడుకు కృష్ణ నాగార్జున సాగర్‌లో ఇంజనీరుగా పని చేస్తున్నాడు. కూతరు లక్ష్మికి క్రిందటి సంవత్సరమే పెళ్ళిచేసి పంపించేసాడు. అల్లుడు కూతురు ఇద్దరూ డాక్టర్లే. వాళ్ళు హైదరాబాద్‌లో వుంటున్నారు. కృష్ణకు ఇద్దరు మగపిల్లలు. కృష్ణ తనను ఉద్యోగానికి రాజీనామాచేసి వచ్చి తనతోపాటు వుండమంటున్నాడు.కానీ తను కొడుకు మీద ఆధారపడి కోడలకు భారంకాకూడదని వాళ్ళ కోరికను అంగీకరించలేదు.

లక్ష్మి పెళ్ళయి వెళ్ళిపోయినప్పటినుంచి తను వొంటరి వాడయ్యాడు. తనకు వొంటరి జీవితం సుఖంగా లేదు. అందుకనే క్రిందటిసారి వచ్చినప్పుడు తన కొడుకు కూతురు కూడ పట్టుపట్టారు. "నాన్నా నీకేమంత వయసు. నిండా నలభై ఎనిమిది కూడా లేవుకదా! ఎంతకాలమని వొంటరిగా వుంటావు. మా గురించి ఇన్నాళ్ళు నీ సంసార సుఖాన్ని యవ్వనాన్ని త్యాగం చేసేవు ఇప్పుడు నీ భాధ్యతలన్నీ తీరిపోయాయి కదా మళ్ళీ పెళ్ళి చేసుకుంటే బాగుంటుంది. నీ గురించి మాకు బెంగగా వుండదు" అని పట్టుపట్టారు. కానీ తనే వాళ్ళ మాటలను త్రోసిపుచ్చాడు" ఈ వయసులో నాకు పెళ్ళేమిటి? మనుమళ్ళను ఎత్తాను ఎవరైనావింటే నవ్విపోతారు. ఈ ప్రస్తావన ఇకపై తేవద్దు" అని మృదువుగా తనే వాళ్ళను మందలించాడు.

తొమ్మిది గంటలైంది పాలవాడి జాడలేదు. ఇక ఈ వేళకు పాలు రానట్లేనని నిర్ణయించుకుని ఇంటికి తాళం పెట్టి మెట్లు దిగబోయాడు. అంతలో నలభై వయసులో వున్న స్త్రీతన ఇంటి ముందు రిక్షా దిగి హేండ్‌బ్యాగ్‌లోంచి ఎడ్రసు తీసి ఇంటి నెంబరు సరి చూసుకుని రిక్షాకు డబ్బు లిచ్చి గేటు త్రోసుకుని లోపలకు వచ్చింది.

ఆమె నలభైఅయిదేళ్ళ వయసుదే నయినా అంత వయసున్నట్టు కనిపించలేదు. సన్నని వంకిల జుట్టు తీరుగా దువ్వుకుని వొంటిజడ వేసుకున్నది. గూలాబీ రంగు చీర, అదే రంగు జాకెట్టు వేసుకున్నది. నుదుటన చిన్న కుంకుమ బొట్టు ఆమెకు వివాహ మైనట్టుగా గుర్తులైన మంగళసూత్రం నల్లపూసులు మెళ్ళోలేవు. సన్నవొంటిపేట గొలుసు పమిటచాటునుంచి మెరుస్తున్నది. అంత అందగత్తె కాకపోయినా ముఖం మాత్రం ఆకర్షణీయంగా వున్నది. శరీర కాంతి ఏ మాత్రం తగ్గలేదు.

శ్రీనివాసమూర్తి మెట్లు దిగి క్రిందికి వచ్చాడు. "ఎవరు కావాలండీ?" అని అడిగాడు.

"శ్రీనివాసమూర్తిగారు మీరేనా?" అని అంది.

"అవును నేనే ఏం కావాలి మీకు?" అన్నాడు.

"నమస్తే. నా పేరు జానకి. గవర్నమెంటు కాలేజీలో లెక్చరర్‌గా ఈ ఊరు ట్రాన్సఫర్ అయి వచ్చాను. మీ ఇంట్లో ఒక పోర్షను ఖాళీగా వుందని తెలిసి వచ్చాను" అంది.

"మా ఇంట్లో ఒక పోర్షను ఖాళీగానే వుంది. కానీ అద్దెకు ఇచ్చే అలవాటు లేదే. అసలు మీకు ఎవరు చెప్పారు. మేము అద్దెకిస్తామని " అన్నాడు శ్రీనివాసమూర్తి.

ఆమె ఒక క్షణం తటపటాయించింది. ట్రయిన్‌లో ఒకమ్మాయి పరిచయమైంది ఈ ఊరు వస్తున్నప్పుడు. ఈ ఊరు నాకు కొత్త కావటంవల్ల నా సమస్యలన్నీ ఆ అమ్మాయికి వివరించి చెప్పాను. ఆ అమ్మాయి నాకు ధైర్యం చెప్పి మీ ఎడ్రసు ఇచ్చి అద్దెకిచ్చే అలవాటు ఆయనకులేదు. అయినా మీరు వెళ్ళి అడిగిచూడండి తప్పక ఇస్తారు. అని అంది" జానకి ముగించింది.

"ఎవరో ముక్కు ముఖం తెలీని అమ్మాయి చెప్పటం మీరు వచ్చి అడగటం బాగుందండీ?" అన్నాడు శ్రీనివాసమూర్తి.

జానకి ముఖం కాస్త చిన్నబోయింది. "ఇస్తారేమోనని ఆశతో వచ్చాను. వొంటరిదాన్ని ఈ ఊరు నాకు కొత్త. ఈ ఊర్లో వర్కింగ్ వుమన్ హాస్టలు కూడ లేదు. ఇల్లు దొరకలేదు. ఎక్కడ వుండాలో ఏమిటో అర్థం కావటంలేదు" ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

శ్రీనివాసమూర్తి ఆమె కళ్ళల్లో నీళ్ళు చూడగానే మనసు కరిగింది." సరే అలవాటు లేకపోయినా ఒక పోర్షన్ ఇస్తాను. ఎక్కడైనా ఇల్లు దొరికేవరకూ వుండండి మీరు ఒక్కరేనా మీతోపాటు ఇంకెవరైనా వుంటారా?" అని అడిగాడు.

"చెప్పాను కదండీ నేను వొంటరిదాన్నని" అంది. వొంటరి తనంలోనే వున్న బాధ ఆమె ముఖంలో స్పష్టంగా కనుపించింది.

"సరే ఇల్లు చూపిస్తాను రండి" అంటూ తాళం తీసి బెడ్‌రూమ్ వంటగది, బాత్‌రూమ్ ఒక్కొక్కటే చూపించాడు. ఇల్లు చాల రోజులనుంచి ఖాళీగా వుండటంవల్ల దూళితోను, బూజుపట్టివుంది.

"మీరు సామాన్లు తీసుకురండి మీరు వచ్చేలోగా పనిపిల్లచేత ఇల్లు శుభ్రం చేయిస్తాను" అన్నాడు శ్రీనివాసమూర్తి.

"అద్దె విషయం చెప్పలేదు" అంది జానకి.

"మీకు తోచినంత ఇవ్వండి. మీకు తాత్కాలికంగానే కదా ఇచ్చేది" అన్నాడు.

ఆ రోజు మధ్యాహ్నమే జానకి ఆ పోర్షన్లో రిక్షాలో సామాన్లు తెచ్చుకుని చేరింది

* * *

"తను ఎం. ఎస్. పాసయ్యేసరికి తన తండ్రి రిటరయ్యాడు. తల్లితండ్రులకు తను ఎకైక సంతానం కావటంవల్ల చాలాకాలం తరువాత కలిగినందువల్ల తనకు చాల గారాబంగా పెంచారు. అదృష్టం కొద్ది తన తండ్రి రిటయిరైన రెండు నెలలకే తనకు లెక్చరర్ ఉద్యోగం దొరికింది. అప్పటినుంచీ తనే కుటుంబానికి ఆధారమైంది. తన పెళ్ళి గురించి తనతండ్రి చాలకాలం పట్టించుకోలేదు. ఆయన ప్రయత్నాలు ప్రారంభించేసరికే తనకు మూడు పదులు దాటిపోయినయి. ఆ తరువాత ఒకటి రెండు సంబంధాలు వచ్చినా తనతోబాటు తన బాధ్యతల్ని పంచుకోవటానికి, తన జీవితాన్ని తల్లిదండ్రులకు పంచి ఇవ్వటానికి ఎవరూ అంగికరించలేదు. ఒకవేళ మొదట్లో అంగికరించేనా తరువాత అనేక సమస్యలకు దారితీస్తాయని తనే నిరాకరించింది. తన తల్లి తండ్రులు ఈ లోకంనుంచి శలవు తీసుకుని తను వొంటరిగా మిగిలే సమయానికి తనకు వివాహం వయసుదాటి నాలుగో పదిలోకి అడుగుపెట్టింది. ఇప్పుడు ఆ కోరికా, ఆ వయసు రెండూ లేవు. కానీ ఇప్పుడు తనను పట్టి పీడిస్తున్న సమస్య వొంటరితనం బ్రతుకులో సూన్యం అపరి పూర్ణత. అసంతృప్తి.

జానకి తన ఆలోచనలనుంచి తేరుకునేసరికి సంధ్య చీకట్లు అలుముకున్నాయి. గదిలో లైటువేసి ఆ పూటకు వంట చేయటానికి వుపక్రమించింది.

జానకి ఆ వాటాలో చేరి వారంరోజులు గడిచినా శ్రీనివాసమూర్తి తను ఒక్కమాట కూడ మాట్లాడుకోలేదు. ఎప్పుడైనా మెట్ల దగ్గర ఎదురైతె ఒక చిన్న చిరునవ్వు నవ్వి తన దారిన తాను వెళ్ళిపోవటం తప్ప.

మరో వారం రోజులు మౌనంగా నిశ్శబ్దంగా గడిచిపోయాయి. ఆరోజు ఉదయం పనిపిల్ల వచ్చి జానికికి చెప్పింది. ఇంటిగల బాబుకు 'వొంట్లో బాగోలేదు. మూసిన కన్ను తెరవటంలేదు.

నిన్నటినుంచి అలాగే వున్నారు" అని.

జానకి చదువుతున్న పుస్తకం చేతిలోంచి జారిపడింది. అవును తను గమనించలేదు రెండు రోజులనుంచి పక్క వాటాలో అలికిడిగాని, ఆయన బయటకు వెళ్ళటంగాని తను చూడలేదు.

"వద్దు చిన్నపిల్లలు కంగారు పడతారు. ఇప్పుడు తగ్గింది కదా. రేపటినుంచి మీరుకూడ కాలేజీకి వెళ్ళిపొండి. మీ సహాయానికి చాలథాంక్స్" అన్నాడు.

"రెండు రోజుల వరకు ఇద్దరికి కలిసి నేనే వంటచేస్తాను. అసలే నీరసంగా వుంది. మీరు చేతులు కాల్చుకోకండి" అంది.

"ఇప్పటికే మీకు చాల ఋణపడి వున్నాను ఇక ట్రబుల్ ఇవ్వదలుచుకోలేదు" అన్నాడు.

మీరు అలా మాట్లాడం నాకు చాలా బాధగా వుంది. నేనుఒంటరిదాన్ని మీకు సేవచెయ్యటంలో నాకెందువల్లో చాల సంతృప్తికరంగా వుంది" అంది.

శ్రీనివాసమూర్తి ఇకమాట్లాడలేదు. ఆ తరువాత వారంరోజులు జానకి ఇంట్లోనే ఆయన భోజనం.

* * * * *

ఆ సంఘటన తరువాత ఇద్దరిలోనూ మార్పు వచ్చింది. శ్రీనివాసమూర్తి ఆఫీసుకు వెళ్ళేటైము, జానకి కాలేజీకి వెళ్ళేటైము ఒకటే కావటంచేత బస్సుస్టాప్ వరకు ఇద్దరూ కలిసివెళ్ళటం సాయంత్రం బస్సుస్టాపులో ఒకరికోసం ఒకరు ఎదురుచూడటం పరిపాటి అయింది. ఒక



తలుపులు తోసుకుని లోనికి వెళ్ళింది. డబుల్‌కాట్ ఫోమ్‌బెడ్ మీద ఒక మూలగా పడుకుని వున్నాడు.

"మూర్తిగారూ ఎలా వుంది?" అంది అతని నుదిటిమీద చేయివేస్తూ, అతను మాట్లాడలేదు. నుదిటిమీది ఆమె చేయిని మాత్రం కదలకుండా పట్టుకున్నాడు

ఆ చేయి స్పర్శ అతనికి హాయిగా వున్నట్లుంది. నదిలో మునిగిపోతున్న వాడికి ఆధారం దొరికినట్లుగా వుంది. అయిదు నిమిషాలు తరువాత నెమ్మది అతనిచేయి విడిపించుకుని,'ఉండండి డాక్టరుకు ఫోను చేస్తాను' అంటూ లేచిపక్క ఇంట్లోంచి డాక్టర్‌కు ఫోనుచేసింది. అయిదు నిమిషాల్లో డాక్టరు వచ్చాడు. మూర్తిని పరీక్షించి ఇంజక్షనుచేసి ఏవో మందులు వ్రాసిఇచ్చాడు. జానకి తనే స్వయంగా వెళ్ళిమందులు తెచ్చింది.

రెండు రోజులుగా కాలేజీకి శెలవుపెట్టి మూర్తిదగ్గరే వుండిపోయింది. అతను కొంచెం తేరుకున్న తరువాత "మీ అబ్బాయికి ఉత్తరం వ్రాయమంటారా?" అని అడిగింది.



ఆదర్సవంతమైన స్నేహితుల్లా అభిమానించుకో సాగారు.

ఇద్దరిలోనూ వొంటరితనంవల్ల కలిగిన నిశ్శబ్దం సూన్యం, అసంతృప్తి క్రమక్రమంగా దూరం కాసాగింది. వాళ్ల జీవితాల్లో ఆనందం ఒక విధమైన ఆరాటం ప్రారంభమైంది. అది ఎంతవరకూ వెళ్లిందంటే ఒకరి నొకరు చూడకుండా ఒకరోజుకూడ గడపలేని స్థితికి చేరుకున్నారు.

ఒక రోజు సాయంకాలం శ్రినివాసమూర్తి జానకి మేడమిద బాల్కనీలో ఎదురు ఎదురుగా కర్చీల్లో కూర్చుని మాట్లాడుకుంటున్నారు. జానకి సూడెంట్ గబగబా మెట్లెక్కుతూ మేడమిది కొచ్చింది. వస్తూనే "నమస్తే మేడమ్ మి ఎడ్రస్ కనుక్కోవటం చాల కష్టమైంది రేపు పుట్టినరోజు మీరు మిశ్రీవారు తప్పక అటెండ్‌కావాలి" అంది శ్రినివాసమూర్తి కేసిచూస్తూ. ఆ అమ్మాయి ఇన్విటేషన్‌కార్డు ఇచ్చి ఎంత వేగంగా వచ్చిందో అంత వేగంగా వెళ్లిపోయింది.

ఆ అమ్మాయి మాటలు ఇద్దరి మనస్సుల్లోను అలజడిరేపింది. ఆలోచనలు రేపాయి. క్షణకాలం ఇద్దరు మౌనంగా వుండిపోయారు.

"సారి! ఆ అమ్మాయి అలా అన్నందుకు నేను క్షమాపణ చెప్పుకుంటున్నాను." అంది జానకి నొచ్చుకుంటూ. శ్రినివాసమూర్తి జానకి మాటలకు ఏ సమాధానం చెప్పలేదు. అప్పటికే చుట్టూ చిరుచీకట్లు అలుముకుంటున్నాయి. ఎదురుగావున్న సముద్రంలో నుంచి చందమామ క్రమంగా పైకిలేస్తున్నాడు. శ్రినివాసమూర్తి ఏదో నిశ్చయాని కొచ్చినట్టు లేచినిలుచున్నాడు. అతనితోపాటు జానకి కూడ లేచినిలుచుంది. శ్రినివాసమూర్తి ఆమె రెండు భుజాలు పట్టుకుని ఆమెకళ్లల్లోకి చూస్తూ "ఆ అమ్మాయి మాటనే మనం ఎందుకు నిజం చేయకూడదు" అన్నాడు. జానకి అతని చేష్టలకు మాటలకు తత్తరపాటు

# జీవితమే ఒక అనంతరాగం

చెందింది. అతని చేతుల్ని మృదువుగా వొదిలించుకొని దూరంగా జరిగింది.

"మూర్తిగారూ! మిరు తొందరపడుతున్నారేమో ఆలోచించండి. ఈ వయసులో పెళ్లంటే మనల్నిద్దర్ని లోకం హర్షిస్తుందా?" అంది

"లోకం గురించి మనం పెళ్లి చేసుకోవటంలేదు. ఇద్దరం జీవితాలు సూన్యంలోను, అసంతృప్తిలోను నిండిపోయి వున్నాయి. ఈ సమయంలో వొంటరితనం భరిచటం చాల కష్టం అది ఎంత భాదకరమైనదో మికూ తెలుసు. అసలు ఈ వయసులోనే స్త్రీ పురుషుల సహచర్యం ఒకరి కొకరికి అనివార్యం. ఇంతకాలం నేను ఏం పోగొట్టుకున్నానో నాకు మి సహచర్యం లభించిన తరువాత బాగా అర్ధమైంచి. మి కిష్టమైతే చెప్పండి సింహాచలంవెళ్లి నిరాడంబరంగా పెళ్లిచేసుకుని దంపతులమై ఒకరి నొకరు తోడుగా సహజీవనం జీవితాంత శాశ్వతంగా నిలుపుకుందాం. నేను ఇది కాముక దృష్టితోగాని తొందరపాటుతోగాని చెప్పటంలేదు" అన్నాడు.

జానకి క్షణకాలం మౌనంగా వుండిపోయింది. "మీరు చెప్పిన దాని గురించి ఆలోచించి నా నిర్ణయాన్ని తెలియజేస్తాను.నాకు రేపటివరకు టైమివ్వండి" అంది.

* * *

వారంరోజుల తరువాత శ్రినివాసమూర్తికి జానకికి సంహాచలంలో వివాహం జరిగింది. ఇద్దరు కూడ పెళ్లికి బంధువుల నెవ్వరిని ఆహ్వానించలేదు. నలుగురైదుగురు ముఖ్యమైన స్నేహితలను మాత్రమే ఆహ్వానించారు. శ్రినివాసమూర్తి ఈ విషయాన్ని తెలియజేస్తూ తన కొడుక్కు కూతురుకు ఉత్తరాలు వ్రాశాడు. కానీ ఆఖరి క్షణంలో ఆ ప్రయత్నాన్ని విరమించుకుని ఉత్తరాలను పోస్టు చేయకుండా నిలిపివేసాడు.


పెళ్లయిన తరువాత ఇద్దరూ టాక్సిలోంచి దిగారు. దిగిదిగగానే ఇద్దరు ఇంటికేసి చూసి ఆశ్చర్యపోయారు. ఇల్లంతా పచ్చని తోరణాలతోను, రంగు రంగుల విద్యుద్దీపాలతోను అలంకరించి వుంది. ఇంటి ముందు "అమ్మా నాన్నలకు స్వాగతం" అని ఏడు రంగుల ఇంద్ర ధనుస్సులా బోర్డు వ్రేలాడుతోంది. ఇల్లంతా కొడుకు కోడలతోను కూతురు అల్లుడుతోను కళకళలాడుతోంది. హారతి పట్టుకుని కోడలు కూతురు ఎదురొచ్చారు. వారి వెనుక అల్లుడు కొడుకు చిరునవ్వుతూ నిలబడ్డారు. శ్రినివాసమూర్తి "మికు ఈ కబురు ఎలా తెలిసింది?" అన్నాడు ఆశ్చర్యంగా.


"మిరు వ్రాయకపోయినా అమ్మ మాకు ఆహ్వానాలు పంపింది. మిరు వ్రాసి పోస్టు చేయకుండా నిలిపి వేసిన ఉత్తరాలను కూడ పోస్టు చేసింది" అంది లక్ష్మి.

జానకి చిరునవ్వుతూ శ్రినివాసమూర్తి కళ్ళల్లోకి చూసింది. శ్రినివాసమూర్తి ఇక మాట్లాడలేదు. సిగ్గుపడుతున్నట్టు. చిన్నపిల్లల ముందు తనేదో తప్పు చేసినట్లు ఫీల్ కాసాగాడు.

లక్ష్మి తండ్రి అవస్తను గ్రహించింది. "నాన్న ఒక విధంగా మి పెళ్లికి ప్రేరణ కలిగించింది. పునాది వేసింది నేనే అని చెప్పాలి" అంది.

ఆ మాటలలోని అంతరార్ధం జానకికి భోదపడింది. కాని శ్రినివాసమూర్తికి భోదపడలేదు. తిరిగి లక్ష్మి అంది"నేను ఒక రోజున గుంటూరులో వున్న స్నేహితురాలి పెళ్లికి వొంటరిగా వెళుతుంటే అదే



# ధ్యాన పద్ధతి



పరమాత్మ స్వరూపుడైన భగవంతుడు సర్వాంతర్యామి. అతనికి నామ రూపాలు గాని, రాగద్వేషాలు గాని, గుణదోషాలు గాని లేవు. నిర్గుణ పరబ్రహ్మ స్వరూపుడూ, నిరాకారుడూ అయిన ఆయనను మనస్సులో నిలిపి ధ్యానించడం శ్రమతో కూడినదే' ఒక లక్ష్యాన్ని గురిచేసి ధ్యానించడం కొంత సులభం. అందువల్లనే ఆయనను రూపకల్పన చేసి, ఆకర్షణీయమైన విగ్రహాలుగా మలిచి, అద్భుతంగా చిత్రించి లక్ష్యంగా ఉంచుకొని కూడా ధ్యానం చెయ్యడం జరుగుతున్నది.

ధ్యానానికి ప్రశాంతమైన వాతావరణం అవసరం. ఇంటిలో ఏకాంత ప్రదేశంలోని గదిలో నిశ్చల చిత్తంతో ఉండాలి. ఎట్టి శబ్దమూ వినబడకుండా ఉండేటట్లు తలుపు మూసికొనవలసి ఉంటుంది ఆసనం పయి వంగి కూర్చోక నిటారుగా కూర్చోవాలి నిర్గుణమైన బ్రహ్మను ధ్యానించేటప్పుడు ఎదుట ఏ విగ్రహంగాని, ఏ పటంగాని ఉండనక్కరలేదు. సర్వాంతర్యామి అగు ఆ పరమాత్మనే అంతర్ దృష్టితో చూస్తూ ఉండాలి. కన్నులు మూతపడి ఉండాలి. సగుణ స్వరూపాన్ని ధ్యానించేటప్పుడు -అనగా విగ్రహం ఎదుటగాని, చిత్రపటం ఎదుటగాని ఆసీనుడై ఉండేటప్పుడు దృష్టిని విగ్రహం యొక్క శిల్ప సౌందర్యంపై గాని, చిత్ర రచనా నైపుణ్యం పైనిగాని కేంద్రీకరించకూడదు. అలా చేస్తే మనస్సు చలించి, విగ్రహం చెక్కిన శిల్పిపైకి, చిత్రకారుని పైకి ప్రసరించే అవకాశం ఉంది. అంతేకాక దృష్టి ఆ సౌందర్యం పైనే నిలిచిపోతుంది. ఆభరణాల పయి మోజు గలవారికి ఆ విగ్రహానికి అలంకరించిన ఆభరణాల పైనే దృష్టి లగ్నమై ఉంటుంది. కాని, వాని హృదయాంతరంలో ఉన్న ఆత్మపయి ప్రసరించదు. అందువల్ల దృష్టిని విగ్రహ, చిత్రాల బాహ్య రూపంపై లగ్నం చేయకూడదు. ఇది మొదట్లో శ్రమసాధ్యంగా ఉంటుంది. కాని అభ్యాసం వల్ల క్రమ క్రమంగా సాధ్యమవుతుంది.

కొందరు ప్రార్థనతోనే తృప్తిపడతారు. మనస్సులోని సంకుచిత భావాలను కడిగివేసి, నిర్మలత్వం కలిగించి, ఉదార భావాలను అంకురింపజేయడానికి ప్రార్థన బాగా తోడ్పడుతుంది. ప్రార్థనానంతరం మనస్సు చలించవచ్చును. మనశ్చాంచల్యాన్ని అరికట్టుటకు ప్రార్థన కంటే ధ్యానమే ఉత్తమమైనది. ప్రార్థన ఉత్తమ గతి సాధనకు క్రింది మెట్టు. ధ్యానం పయి మెట్టు

ఇదివరకు చెప్పిన మార్గాలను అనుసరించి, అభ్యాసం చేసేవారికి ధ్యాననిష్ఠ కుదరగలదని చెప్పవచ్చును.

-బులుసు వేంకట రమణయ్య

---

కూఫీలో జానకిగారు అంటి ఇప్పటి అమ్మ పరిచయమైంది. ఆమె సంగతులు అన్నీ ఆవిడ ద్వారానే తెలుసుకున్నాను. ఆవిడ ఆత్మ సౌందర్యం, ఆదర్శ జీవితం నన్ను కదిలించివేసాయి. మా గురించి మీరు తండ్రిగా చేసిన త్యాగం తలితండ్రులకోసం ఆమె చేసిన త్యాగం ఏమి తక్కువగాదు. ఈలాంటి అమ్మ నాకు వుంటే ఎంత బాగుండును అనుకుంటాను. తల్లి ముఖం కూడ తెలియని నాకు ఆమెలో తల్లి కనిపించింది. అందుకే ఎలాగయినా నాకు తల్లి కావాలని కోరుకున్నాను. మీరు మేం ఎంత చెప్పినా వినరు. ప్రేమ ఆకర్షణ అనేవి స్త్రీ పురుషుల మధ్య వాటికవే మొలకెత్తవు దానికి తగిన

## జీవితమే ఒక అనంతరాగం

పరిసరాలు, పరిస్థితులు, సాన్నిహిత్యంవల్లనే ఏర్పడతాయి. అందుకోసమే నేను ఎవరైంది చెప్పకుండా మన ఇంటి ఎడ్రసు ఇచ్చి మీ దగ్గరకు పంపించాను. నా ఆశ నా ఆలోచన రెండూ నెరవేరాయి. నాకు ఒక అమ్మ దొరికింది. అందునా కోరుకున్న అమ్మ దొరికింది....." అంటూ క్షణకాలం ఆగి తిరిగి జానకికేసి తిరిగి అంది. "రైలులో ఎడ్రసు ఇచ్చి నిన్ను ఈ ఇంటికి పంపిన అమ్మాయిని గుర్తుపట్టావా? నన్ను నీ కూతురుగా స్వీకరిస్తావా?" అంది లక్ష్మి.

ఆ అమ్మాయి మాటలకు ఆత్మీయతకు జానకి కరిగిపోయింది లక్ష్మిని తన కౌగిలిలోకి తీసుకుని చిన్నపిల్లను ముద్దు పెట్టుకున్నట్టు ముద్దులాడింది.

తన అదృష్టానికి తనే మురిసిపోయింది. లేటుగా వచ్చి అదృష్టం తన తలుపులు తట్టినా అభిమానించే కూతురు కొడుకు కోడుళ్ళు మనమళ్ళు తనకు లభించారు. అంతా తనవారే ఎంతమందికి ఈ అదృష్టం లభిస్తుంది.

జానకి మురిసిపోయింది □